RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 12 పేజీలు - 08 బుధవారం 10 డిసెంబర్ 2025

## శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపులు

### - అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్లు నిర్ధారించారు. ఎలాంటి ముప్పు లేదని సెక్యూరిటీ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ఈ ఏడాదిలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి 20కిపైగా బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. 5 ఘటనల్లో నిందితుల గుర్తించారు. మిగతా కేసుల్లో విచారణ కొనసాగుతోంది.

## తెలంగాణ మట్టిలోనే

# గొప్ప చైతన్యం




- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- పేదల్లో నిరుపేదలకు సహాయానికే ప్రాధాన్యం
- విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం
- ఆవిష్కరణ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పేదల్లో నిరుపేదలకు సహాయం చేయడానికే తాము ప్రాధాన్యం ఇస్తామన్నారు. సమాజంలో వివక్షత నిర్మూలన తమ లక్ష్యమని తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో సీఎం రేవంత్ ప్రసంగించారు. విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో అందరి భాగస్వామ్యం ఉందన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు మిగతా2లో...

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు

# పెట్టుబడి


- మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని మోడీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారత దేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు మిగతా2లో...

## 'సర్'ను అడ్డుకుంటే మా దృష్టికి తెండి..

### - ఉత్తర్వులిస్తామన్న 'సుప్రీం..!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** పశ్చిమ బెంగాల్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్వోలకు వస్తున్న బెదిరింపులపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. ఓ కేసు విచారణ సమయంలో ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. మిగతా2లో...

## సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు


2లో

## ఇండిగోకు

# కేంద్రం గట్టి షాక్

- ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత
- పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు
- ప్రయాణికుల ఇబ్బందికి చింతిస్తున్నా: సిఇవో



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** దేశవ్యాప్తంగా ప్రయాణికులను తీవ్ర ఇబ్బందు లకు గురిచేసిన ఇండిగోకు కేంద్రం గట్టి షాక్ ఇచ్చింది. ఇండిగో షెడ్యూళ్లలో 10 శాతం కోత విధిస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. తద్వారా విమాన సేవలను స్థిరీకరించడం సాధ్యమవుతుందన్నారు. ఇండిగో సేవలపై వివరణ కోరేందుకు సీఈఓ పీటర్ ఎల్బర్స్‌కు మంగళవారం పౌరవిమానయాన శాఖ సమన్లు జారీ చేసింది. ఈ భేటీ అనంతరం మంత్రి తన నిర్ణయం ప్రకటించారు. ఇండిగో అంతర్గత నిర్వహణలో వైఫల్యం, విమాన షెడ్యూళ్లు, కమ్యూనికేషన్ సరిగా లేకపోవడం వల్ల చాలా మంది ప్రయాణికులు మిగతా2లో...

## ఐటీ, మౌలిక సదుపాయాలకు

# మద్దతివ్వండి

- ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్
- విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన



**తొలి అక్షరం/అమరావతి,డిసెంబర్9:** మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం మిగతా2లో...

## భారీగా ఉద్యోగాల

# కల్పనే లక్ష్యం

- అందుకు అనుగుణంగాఫ్యూచర్ సిటీ నిర్మాణం
- 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి
- ఏఐ సిటీ, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ హబ్ అభివృద్ధి
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో ఐటి మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో నిర్వహించిన సెషన్‌లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు నాలుగో న్యూక్లియస్ (కేంద్రం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామన్నారు. 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తాం. ఫ్యూచర్ సిటీని మెట్రో రైలుతో అనుసంధానిస్తాం. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం అన్నారు. మిగతా2లో...




## స్కూళ్లకు 6 రోజుల సెలవు

### - ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యా యులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకను ంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు మిగతా2లో...




## కేసీఆర్ అంటే పోరాటం.. రేవంత్ అంటే వెన్నుపోటు: హరీశ్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి మిగతా2లో...

## తెలంగాణ రాష్ట్రం

# ఇచ్చిన రోజు

- సోనియా జన్మదినం సందర్భంగా ఏటా ఉత్సవాలు
- వర్చువల్‌గా జిల్లా కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఆవిష్కరణ



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్9 :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికపై నుంచి జిల్లాల కలెక్టరేట్లలోని తెలంగాణ తల్లి విగ్రహాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. గ్లోబల్ సమ్మిట్ వేదికగా జిల్లాల్లోని కలెక్టరేట్ల పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహాలను వర్చువల్‌గా ఆవిష్కరించుకోవడం సంతో షకరం అన్నారు. నాలుగు కోట్ల ప్రజల అకాంక్షలను గుర్తించి యూపీఏ ప్రభుత్వం డిసెంబరు 9న మిగతా2లో...

# తెలంగాణ మట్టిలోనే గొప్ప చైతన్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు భాగమయ్యా రన్నారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకే.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని చెప్పారు.విద్య కోసం ఖర్చు చేసేది వ్యయం కాదని పెట్టుబడి అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యలో నాణ్యతతోపాటు నైపుణ్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం, రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మిళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ అని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉజ్జ్వల భవిత కోసం..ప్రజల భవిష్యత్తు కోసం.. భావి తరాల కోసం.. ముందుచూపుతో 'తెలంగాణ రైజింగ్ 2047' డాక్యుమెంట్ రూపుదిద్దుకుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు.. ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి ఆయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని.. వడపోసి.. తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి.. అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశిరచింది.

2047 నాటికి జాతీయ జిఎస్‌డిపిలో తెలంగాణ వాటా పదో వంతుకు చేరాలని లక్ష్యంగా ఎంచుకుంది. పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్యంగా ఈ డాక్యుమెంట్ రూపొందింది. ఆనంద్ మహీంద్రా తదితరుల సమక్షంలో దీనిని సిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టు బడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ అపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# ఇండిగోకు కేంద్రం గట్టి షాక్

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొన్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ఈలోగా సంస్థ కార్యకలాపాలను సమీక్షించేందుకు మరోసారి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు నాయుడు తెలిపారు. డిసెంబర్ 6 వరకు ప్రభావితమైన విమానాలకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు నూరు శాతం రిఫండ్లు పూర్తి చేసినట్లు ఇండిగో సీఈఓ మంత్రికి వివరించగా.. మిగిలిన మొత్తాలను కూడా త్వరగా వాపస్ చేయాలని ఆదేశించారు. ఇండిగో సేవల్లో ఈ పరిస్థితి తలెత్తకుండా అన్ని మార్గాల్లో విమాన సర్వీసులను తగ్గించాలని నిర్ణయానికొచ్చినట్లు మంత్రి తెలిపారు. మునుపటిలానే అన్ని గమ్యస్థానాలను కవర్ చేయాలని విమానయాన సంస్థను ఆదేశించారు. ఛార్జీలపై పరిమితి, ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించి మంత్రిత్వశాఖ ఇచ్చిన అన్ని ఆదేశాలను పాటించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఇండిగో సంస్థ తాజా పరిస్థితుల నుంచి బయటపడి సాధారణ స్థితికి చేరుకుందని ఆ సంస్థ సీఈఓ పీటర్ ఎల్బర్స్ తెలిపారు. ఇండిగో సంస్థలో తలెత్తిన ఇబ్బందుల వల్ల.. అత్యవసర పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే వేల మంది ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ విషయమై క్షమాపణలు కోరారు సీఈఓ. ఇండిగో విమాన సర్వీసుల్లోఇకపై ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని పీటర్ హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ఇండిగో విమానయాన సిబ్బంది అంతా తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రయాణికులే తమ తొలి ప్రాధాన్యమని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత కొన్ని రోజులుగా విమాన సర్వీసులు రద్దవడంతో.. ఇప్పటికే లక్షలాది మంది ప్రయాణికులకు రీఫండ్ చెల్లింపు ప్రక్రియ పూర్తి చేశామని సీఈఓ పేర్కొన్నారు. అలాగే సదరు ప్రయాణికులకు చెందిన లగేజీ సైతం వారి నివాసాలకు చేరవేశామని తెలిపారు. మిగిలిన మరికొన్ని బ్యాగేజీలనూ త్వరలోనే ఆయా ఇళ్లకు చేరుస్తామని, దీనికోసం తగిన ఏర్పాట్లు చేశామని ప్రకటించారు.

# తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన రోజు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఏర్పాటును ప్రకటించిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ 9 న సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎన్ని అడ్డంకులు, ఆటంకాలు ఎదురైనా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారు. సోనియా గాంధీ జన్మదినం డిసెంబరు 9 నే అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9ని తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం, సోనియా గాంధీ పుట్టినరోజు జరుపుకోవడం మన అందరికీ సంతోషదాయకం అన్నారు. డిసెంబర్ 9, 2009న సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ ఏర్పాటు పక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజు ఇదని, ప్రకటన తెలంగాణ ప్రజలకు సంతోషాన్ని ఇచ్చింది.. ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ఈ రోజుని తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం. అందులో భాగంగానే గత ఏడాది సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పరిపాలనలో ఒక స్ఫూర్తి తీసుకొచ్చాం. వాళ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరే ట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకున్నాం అని సిఎం అన్నారు.2004 లో కరీంనగర్ గడ్డపై నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినం డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదిన ఉత్సవాలను జరుపుకుంటాం అని సిఎం ప్రకటించారు.

# స్కూళ్లకు 6 రోజుల సెలవు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందర్భంగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# తెలంగాణలో చలి పంజా..

- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
- సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై ద ృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్9:** ఒక ఢిల్లీ కోర్టు ప్రత్యేక జడ్జి విశాల్ మంగళవారం కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీకి, ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేశారు. సోనియా గాంధీకి 1983లో భారత పౌరసత్వం లభించిందని..కానీ 1980లో ఢిల్లీలో ఆమె ఓటర్‌గా నమోదయ్యారని.. ఆమె మోసానికి, ఫోర్జరీకి పాల్పడ్డారని వికాస్ త్రిపాఠి అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించాలని జడ్జి ఈ నోటీసులను జారీ చేశారు.

# 'సర్'ను అడ్డుకుంటే మా దృష్టికి తెండి..

(మొదటి పేజీ తరువాయి)

'పరిస్థితి మరింత దిగజారితే.. పోలీసులను మోహరించడం తప్ప వేరే మార్గం ఉండదు' అని సుప్రీం వ్యాఖ్యానించింది. బూత్ లెవల్, ఇతర అధికారులను బెదిరించడం లాంటి సమస్యను పరిష్కరించేందుకు తమకు అన్ని రాజ్యాంగం పరంగా అన్ని అధికారాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది.సుప్రీంకోర్టు స్పందిస్తూ.. 'దీన్ని పరిష్కరించాలని, లేకపోతే ఈ పరిస్థితులు అరాచకానికి దారి తీయొచ్చు' అని పేర్కొంది.ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రివిజన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఈసీ సోమవారం ఐదుగురు సీనియర్ అధికారులను స్పెషల్ రోల్ అబ్జర్వర్లుగా నియమించింది.పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఈసీ పేర్కొంది. రక్షణ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ కుమార్ రవి కాంత్ సింగ్‌ను ప్రెసిడెన్సీ డివిజన్‌కు ఎస్ఆర్‌వోగా నియమించింది. హోం మంత్రిత్వ శాఖకు చెందిన నీరజ్ కుమార్ బన్సోద్‌ను మెదినీపూర్ డివిజన్‌కు, సమాచార-ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కృష్ణ కుమార్ నిరాలాకు బుర్ద్వాన్ డివిజన్ బాధ్యతలు అప్పగించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నవంబర్ 4న ప్రారంభం కాగా.. తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 14న ప్రకటించనున్నారు.

# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా హబ్‌గా శరవేగంగా అభివ ృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై ద ృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

# భారీగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జోన్లవారీగా విభజించి ప్రతి జోన్‌ను విభిన్నంగా తీర్చిదిద్దుతాం. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్ట్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయి. ఫ్యూచర్ సిటీలో వర్సిటీల ఏర్పాటుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. త్వరలోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ప్రారంభిస్తాం. జూపార్క్ ఏర్పాటుకు వంతారాతో ఇప్పటికే ఒప్పందం జరిగింది. 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని శ్రీధర్‌బాబు వివరించారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగవారం నాడు ఆయన గ్లోబల్ సమ్మిట్ లో వివరించారు. భవిష్యత్ నగరాన్నిఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు ఆయన తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా ఈ జీరో కార్బన్ సిటీ ప్రపంచంలోనే ప్రఖ్యాత నగరంగా భాసిల్లుతుంది. ఇక్కడ కురిసే ప్రతి వర్షం చుక్క ఇక్కడే ఇంకిపోయేలా రెయిన్ హార్వెస్టింగ్ జరుగుతుంది. భూగర్భ జలాలకు కొదవ లేకుండా చేస్తాం. లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రిక్ వాహనాల రంగాల్లో నూతన పరిశోధనలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాలు ఉంటాయని అన్నారు.

# కేసీఆర్ అంటే పోరాటం.. రేవంత్ అంటే వెన్నుపోటు: హరీశ్ రావు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ద్రోహి అని చెప్పారు. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు.. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 'డిసెంబర్ 9 అనేది చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నవంబర్ 29న దీక్షా దివస్ జరుపుకున్నాం. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 తెలంగాణ ప్రకటన లేదు. డిసెంబర్ 9 లేకపోతే జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం లేదు. తెలంగాణ ఉద్యమంలో ఈ 3 రోజులు చాలా కీలకమైనవి.నిమ్స్‌లో కేసీఆర్ 11 రోజులు ఆమరణ దీక్ష దేశారు. కేసీఆర్ దీక్ష ఫలితం డిసెంబర్ 9న ప్రకటన వచ్చింది. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా?. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా?. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం. దీక్ష లేకపోతే తెలంగాణ ప్రకటనే రాదు. ప్రకటన వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, దీక్ష ఫలితం. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం. రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం. రాజీనామాలు చేయాలంటే జీరాక్స్‌లు ఇచ్చిన వ్యక్తి రేవంత్ రెడ్డి. జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అని రైఫిల్ పట్టుకున్న వ్యక్తి రేవంత్. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు.ఈ రోజు తెలంగాణ తల్లిని మారుస్తున్నారు. రేవంత్ సృష్టించిన తల్లిని పెడుతున్నారు. తెలంగాన ఉద్యమంలో పుట్టిన తల్లిని మార్చే హక్కు రేవంత్‌కు లేదు.రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి. హైదరాబాద్‌కు ట్రంప్ రోడ్డు అని పేరు పెడుతాడంటా. తెలుగు పిల్లలను జైళ్లలో వేసినందు ట్రంప్ పేరు పెడతావా?. మన దేశాన్ని ఇబ్బంది పెట్టి వ్యాపార సంస్థలు మూతపడి, పిల్లల ఉద్యోగాలు ఊడగొట్టినందుకు ట్రంప్ పేరు పెడుతావా?. హైదరాబాద్ పిల్లలు ఉద్యోగాలు రాక అమెరికాలో నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు ట్రంప్ ఫీజులు పెంచారు. రేవంత్ రెడ్డి నాడు సోనియా గాంధీని బలి దేవత అన్నాడు. 500 మంది పిల్లల చావుకు కారణం సోనియా అన్నాడు. అప్పుడు బలిదేవత.. ఇప్పుడు దేవత అంటున్నాడు. సోనియమ్మ ఇచ్చిన తెలంగాణను వెనక్కి తీసుకున్నందుకు డిసెంబర్ 23న తెలంగాణ విద్రోహ దినం జరుపుకోవాలి' అని హరీశ్ రావు విమర్శించారు.

# గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించండి

**• టిఆర్ఎస్,బిజెపి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి**






**తొలి అక్షరం/రామన్నపేట 9:** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని బిజెపి,బీఆర్ఎస్ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామంలో ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈనెల 14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారితే గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని, సేవ చేసే అవకాశాన్ని తన కల్పించాలని ప్రజలకు విన్నపించారు. గ్రామంలోని యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మీ గ్రామ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పున్న వెంకటేష్, ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, గంజి శ్రీనివాస్, పున్న దశరత, రాపోలు విశ్వనాధం, అప్పం వెంకటేష్, పగుడాల లక్ష్మి, సింగం నర్సింహా పాల్గొన్నారు.

# జననాయకుడు బోయిని ఆనంద్‌ను గ్రామపంచాయతీ అభ్యర్థిగా గెలిపించాలి








**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నేముల గ్రామ సర్పంచ్ గా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ఆరాటపడుతూ, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా పనిచేసే జననాయకుడు బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి బోయిని ఆనంద్ ను మెజార్టీ ఓట్లతో గెలిపించాలని మాజీ ఎంపిపి నాగటి ఉపేందర్ గ్రామ ప్రజలను కోరారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే వారిని సర్పంచ్ గా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం సతీష్ మిత్రపక్షాల నాయకులుబండ జగన్ మోహన్ రెడ్డి, ఆవుల భగవతం,చిప్పలపల్లి రవీందర్ బాబు,సుర్వి మల్లేశం,ఆవుల లక్ష్మీనారాయణ,బోయిన మల్లేశం పల్లెర్ల రవీందర్ రెడ్డి శ్రీనాథ్ రెడ్డి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఆత్మ చైర్మన్ రాములు రాజీనామా....

**నమ్మించి మోసం చేయడం పైళ్లం శేఖర్ రెడ్డికే చెల్లుతుంది.**




**తొలి అక్షరం :వలిగొండ, డిసెంబర్, 09:** ఈరోజు విలేకరుల సమావేశంలో గంగదారి రాములు, మాజీ ఆత్మ చైర్మన్, నేను గతంలో టినేను గతంలో బి ఆర్ఎస్ పార్టీ నుండి నేను సర్పంచ్ గా పోటీ చేశాను, నాకు పూర్తిగా సహకరించకుండా, కనీసం ప్రచారం చేయడానికి కూడా రాలేదు, నేను తీవ్ర వేదనకు గురై రాజీనామా చేస్తున్నాను, అతను కనీసం ఒక వెయ్యి మంది కార్యకర్తలు కూడా గుర్తించలేని అసమర్ధ రాజకీయ నాయకుడు కేరాఫ్ పైల శేఖర్ రెడ్డి అని విమర్శించారు, శేఖర్ రెడ్డి కపట రాజకీయాలకు బలైన వారు ఎందరో ఉన్నారని, వారు చెప్పుకోలేక అంతర్మంతో ఉన్నారని వారు అన్నారు, పది సంవత్సరాలు అధికారంలో ఉండి, కనీసం కార్యకర్తలను కూడా పట్టించుకోలేని స్థితిలో ఉన్నారు, గెలిస్తే మాకు పని చేయండి, లేకుంటే మీకు పని చేయలేము అని అన్న చందనంగా ఉన్నారు, ఎమ్మెల్యే ఓడిపోగానే ఢిల్లీలో ఎంపీ సీటు కావాలని కాంగ్రెస్ దగ్గరికి పోయిన వ్యక్తి అని అన్నారు, మాకు ప్రచారం రాకుండా, వాళ్ళ అన్న నా ప్రత్యర్థి అభ్యర్థికి లోపాయకారి మద్దతు పలికి, నా భార్య ఓటమికి కారణమయ్యారని, విమర్శించారు. స్వార్థపూరిత రాజకీయాలతో విసిగ్గ చెంది పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇవ్వండి - అభివృద్ధి చేస్తా ...

**సర్పంచ్ పదవికి బిజెపి పార్టీ అభ్యర్థిగా కన్నే కంటి వెంకటేశ్వర చారి**








**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామం ఉన్న ఊరు కన్న తల్లితో సమానం కన్నతల్లికి సేవ ఉన్న ఊరికి అభివృద్ధి చేయడానికి కంకణబద్ధుడనై ఉన్న నేను మీ చిట్టి చారి కన్నె కంటి వెంకటేశ్వర చారిని గ్రామ సర్పంచ్ పదవికి బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నాను.మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడగలరని కోరుతూ మన గ్రామ అభివృద్ధికి మంచి అవకాశాలు బోటి మీద గూడెంలో ప్రజలకు తాగునీటి కోసం మినరల్ ప్లాంట్ సొంత నిధులతో ఏర్పాటు,తుమ్మ భాయ్ గూడెంలో ప్రజల తాగునీటి కోసం మినరల్ ప్లాంట్ సొంత నిధులతో ఏర్పాటు,గ్రామంలో విద్యార్థుల ఉన్నతికై గ్రంథాలయం ఏర్పాటు,గ్రామ సర్పంచ్ గా గెలిచిన మొదటి సంవత్సరములోనే స్వర్గపురి వాహనం ఉచితంగా అందించబడును,మహిళ ఉపాధి కోరకు, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం ద్వారా వారికి ఉపాధి కల్పించడం.గ్రామంలో ఉన్న ప్రతి కాలనీలో సీసీ రోడ్డులను పూర్తి చేయడం,గ్రామంలో నీటి సమస్య రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని సమస్యను తక్షణమే పరిష్కారం.డ్రైనేజీలను ఎప్పటికప్పుడు క్లీన్ గా చేయడంతో పాటు అవసరం ఉన్న చోట అండర్ డ్రైనేజీ ఏర్పాటు,గ్రామంలోని యువత దేహదారుధ్యానికి సంబంధించిన వ్యాయామ పరికరాలు ఏర్పాటు,కేంద్ర ప్రభుత్వ సౌకర్యంతో అలుగులు బ్రిడ్జిలు నిర్మాణం కోసం కృషి, ఊర్లో దొంగల బెడదను కట్టుదిట్టం చేయడానికి,ఊరికి సంబంధించిన ముఖ్య ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు.గ్రామములో స్మశాన వాటికలో స్నానానికి కావలసిన గదులు వసతులను గ్రామ సహకారంతో అన్ని వసతుల కోసం కృషి. కాబట్టి చిట్టి చారి కన్నెకంటి వెంకటేశ్వర చారి ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించి నన్ను ఆశీర్వదించగలరని నా యొక్క ప్రార్థన.

# ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కూనూరు సాయికుమార్ గౌడ్**



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** మండల కేంద్రం బోగారం గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కూనూరు సాయికుమార్ గౌడ్ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ తాను అధికారంలో లేకున్నా గ్రామానికి అనేక సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించానని,ఇంకా అధికారం వచ్చినట్లయితే ఊరికి ఇంకా సేవ చేసుకునే భాగ్యం, బలం తనకు కలుగుతుందని తెలుపుతూ ఓటరు మహాశయులను ఓటు అభ్యర్థిస్తున్నారు.పుట్టిన ఊరికి ఏదో ఒక రకంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే తాను పోటీలో ఉన్నట్టుగా తన ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేస్తున్నారు.తను గెలిచినట్లయితే గ్రామంలోని మురుగునీటి వ్యవస్థని మరియు వీధి కుక్కల బెడద,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలు తక్కువ కాలంలో చేపడతానని తెలిపారు.

# నేను మీ నాయకుడిని కాదు మీ సేవకుడిని...

**కంచి మధుసూదన్ సర్పంచ్ అభ్యర్థి శోభనాద్రిపురం**




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కంచి మధుసూదన్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూనేను మీ నాయకుడిని కాదు మీ సేవకున్ని తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరినారు తనను సర్పంచ్ గా గెలిపిస్తేగ్రామంలో పర్మినెంట్ త్రాగునీరు సమస్య లేకుండా చేస్తాననిఆసిఫ్ నగర్ కాలువ కట్టపై రైతులకు ఇబ్బంది లేకుండా రోడ్డును వెడల్పు చేస్తాననిగ్రామానికి గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరింప చేస్తాననిగ్రామంలో పారిశుద్ధ సమస్య లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసిగ్రామంలో సెల్ఫోన్ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తాననిచదువుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేస్తానని చదువుకున్న యువకుల కోసం గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేసి వారిని వివిధ ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తానని తెలిపినారుప్రధానంగా చెరువు కింద ఊర కాలువ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం కృషి చేస్తాననిగ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చేస్తానని ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని నిజమైన పేదవాడికి అందే విధంగా చూస్తానని ఒక్కసారి తనను ఆదరించి కన్నతల్లి లాంటి గ్రామం యొక్క రుణం తీర్చుకోవడానికి అవకాశం కల్పించాలని తెలిపినారు




# తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 9:** తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్లలో మంగళవారం జిల్లా కలెక్టర్ లో 10 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠంతో కలిపి మొత్తం 16 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఆర్అండ్బి ఈఈ భీమ్లా నాయక్, జిల్లా అధికారులు, పరిపాలన అధికారి పవన్ కుమార్, కలెక్టరేట్ అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నతల్లి లాంటి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా..

**పైళ్ళ అనురాధ వెంకటరెడ్డి సర్పంచ్ అభ్యర్థి ఇస్కిల్లా**






**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పైళ్ళ అనురాధ వెంకట్ రెడ్డి ఇస్కిల్ల ఇంటింటి ప్రచారంలో ప్రతి వార్డు సమస్యలు తెలుసుకుని నాకు అవకాశం ఇస్తే ఊరు అభివృద్ధికి చేస్తాను ఎలాంటి సమస్యలు ఉన్న చేస్తాను హామీ ఇచ్చారు, భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు ఆమె ముందుకు వచ్చారు భారీ మెజారిటీతో గెలిపిస్తామని ప్రజలు ధీమా వ్యక్తం చేశారు మన గ్రామం లో ఉంటూ గ్రామ రుణం తీర్చుకోవడానికి ముందుకు వచ్చినా అని ఈసారి నాకు అవకాశం ఇచ్చి ప్రజల ఆశీర్వదించాలని గడపగడపకు తిరగడం జరిగింది కావటి లింగయ్య వల్ల మల్ల అశోక్ బందెల యాదయ్య మాజీ సర్పంచ్ పిండి మల్లేష్ రాపర్తి గణేష్ ఎడ్ల సురేష్ సిద్ధ గోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మారుతున్న రాజకీయ సమీకరణలు గులాబీ గూటికి...

**- పెద్ది సమక్షంలో బిఆర్‌యస్‌లో చేరిక**



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. మరియు అప్పలరావు పేట మాజీ సర్పంచ్ వడ్డే సురేష్,శ్రీరంగం శ్రీనివాస్, రఫీ,తదితరులు చేరారు ఈ కార్యక్రమం లో నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ సరోజ హరికిషన్ నాయక్,మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు ఎస్ కె అబ్దుల్ నబీ, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమన్న, మాజీ సర్పంచ్ లు మాదసి అనంత లక్ష్మి రవి,బాధవత్ స్వరూప రవి, మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,కారింగుల సురేష్ గౌడ్,వాగ్య నాయక్,రామాలయ కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,మాజీ ఉప సర్పంచ్ విరభద్రం,ఈదునూరి వెంకన్న,ఊళ్లేరావు ప్రభాకర్,పాషా, మాతంగి రాజు, బి ఆర్, ఎస్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

● నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తా ● గర్దాసు విక్రమ్ సర్పంచ్ అభ్యర్థి ఇంద్రపాలనగరం







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలిపినారు గ్రామంలో నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామంలో అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం అందరి ఐక్యమత్యంతో ముందుకు సాగుతానని ఒక యువ నాయకునికి అవకాశం కల్పించాలని గ్రామంలో డిగ్రీ ఆ పై స్థాయి చదివిన అన్న తమ్ములకు అక్క చెల్లెళ్లకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తానని గ్రామంలో పెద్దలను అక్క చెల్లెలను అన్నాతమ్ములను ఆత్మీయ బంధువులను అందరిని కలుపుకొని వారి సలహాలు సూచనలు తీసుకొని ఐక్యమత్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా చూపిస్తానని ఒక యువ నాయకునిగా మీ ముందుకు ఇంద్రపాలనగర ప్రజలే నా దేవుళ్ళుగా భావిస్తూ ఒక్కసారి ఇంద్రపాలనగరం సర్పంచ్ గా అవకాశం కల్పించాలని కోరుతూమీజి గర్దాస్ విక్రమ్సర్పంచ్ అభ్యర్థి ఇంద్రపాలనగరం

## బిఆర్ స్వాట్కి బ్రహ్మారథం పట్టండి : మాజీ మంత్రి డిఎస్ రెడ్డి నాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 9:** స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి బ్రహ్మరథం పట్టాలని మాజీ మంత్రి డిఎస్ రెడ్డి నాయక్ అన్నారు మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంతో పాటు కుమ్మరి కుంట్ల గుండెపల్లి తూర్పు తండా దుబ్బ తండ ఆగపేట రామవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులను కార్యకర్తలు గెలిపించేందుకు సైనికుల పనిచేయాలని సూచించారు గత కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను చేరువలో ఉంచారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అధికారంలోకి వచ్చి నేడు ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డాడు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, కిషోర్ వెంకన్న వెంకట్రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చట్టాన్ని ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు నమోదు: డిఎస్పి కృష్ణ కిషోర్

**తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 9:** ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తోరూరు డిఎస్పి కృష్ణ కిషోర్ హెచ్చరించారు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాప్రతినిధులు వార్డ్ మెంబర్లతో సమావేశమయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న ఎన్నికలు ఉండడంతో చట్టాన్ని గౌరవించి శాంతియుతంగా ఓటు వేసేందుకు ప్రజలు వెళ్లాలని సూచించారు

# గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న...

● సర్పంచ్ అభ్యర్థి ఇంద్రపాలనగరం పూస బాల నరసింహా







**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం సర్పంచ్ అభ్యర్థి పూస బాల నరసింహ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో సుమారు 3000 ఎకరాల వరి పంట పండుతుంది అట్టి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సుమారు పది ఎకరాల భూమిని కేటాయిస్తానని చిన్న కారు రైతులకు ప్రైవేట్ ఫండ్ ఏర్పాటుచేసి దున్నకాల సమయంలో నాట్ల సమయంలో వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరుగుతుందని గ్రామంలో ప్రతి గల్లీకి సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తానని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చూస్తానని ప్రధాన రోడ్డు స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో 20 ఫీట్ల రోడ్డు సిసి రోడ్డు ఒక కోటి 20 లక్షల ఏర్పాటు చేస్తానని రోడ్డుకు ఇరువైపులా ప్రధాన కూడళ్లలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని గత ప్రభుత్వం గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తనకు అవకాశం కల్పిస్తే గ్రామపంచాయతీ కట్టి సుమారు 55 సంవత్సరాలు అవుతుంది అట్టి గ్రామపంచాయతీని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో నూతన బిల్డింగును నిర్మించి ఒక మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపినారు కన్నతల్లి లాంటి గ్రామం రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం కల్పించాలని తెలిపినారు

# కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కార్యకర్తల్లో హుషారు

- నెక్కొండ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బారి షాక్.





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు నెక్కొండ పట్టణ కొణిజేటి బిక్షపతి,రిటైర్డ్ ఏఈ చల్లా రాగోత్తం రెడ్డి లుసర్పంచ్ ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కొనిజేటి బిక్షపతి, అలాగే రిటైర్డ్ ఏఈ చల్లా రగొత్తం రెడ్డి, బండారు పల్లి చెంచరావు వారితోపాటు చల్లా నాగిరెడ్డి,కొంకాల కుమార్,పల్సం ముత్తయ్య,పలుసం నరసయ్య సారయ్య,కొంకాల కుమార్ ఆగే సాంబయ్య నాదెండ్ల ప్రసాద్ తదితరులకి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పెండ్యాల హరిప్రసాద్ పట్టణ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ చల్లా శ్రీపాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ రామాలయ కమిటీ చైర్మన్ కుమార్ రెడ్డి సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి బొమ్మరబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మెరుగు విజయ్, తాళ్లపల్లి చెన్నకేశవులు, తాళ్లపల్లి భాస్కర్ మధుకర్ రెడ్డి,దేనబోయిన విజేందర్ కక్కర్ల ఐలయ్య ఈదునూరు దిలీపు కందిక చెన్నకేశవులు జండా రవి వనం ఏకాంతం రాజేష్ రామారపు రాము బాల్య ప్రశాంత్ ముద్రబోయిన శ్రీకాంత్ గట్ల వరుణ్ రాసమల్ల రాజేష్ బండి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి మా లక్ష్యం

● కన్నతల్లి లాంటి గ్రామం సేవ చేయడానికి ఒక్క అవకాశం కల్పించండి

● జ్యోతి బత్తుల నవీన్ కుమార్ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మాపురం




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి జ్యోతి బత్తుల నవీన్ కుమార్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూలక్ష్మాపురం అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లు చదువుకున్న యువతి యువకులు గ్రామ పెద్దలు ఒక్కసారి ఆలోచించి తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు తనను సర్పంచిగా గెలిపిస్తేస్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పిస్తానని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా ఏర్పాటు చేస్తానని గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు సౌకర్యం కల్పిస్తానని గ్రామంలో నిజమైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని అందిస్తానని నేను మీ నాయకుని కాదు మీ సేవకున్ని లక్ష్మాపురం గ్రామం నుంచి కొత్తగూడెం వరకు సిసి రోడ్డు మార్గం ఏర్పాటుచేసిన చరిత్ర ఎమ్మెల్యే వేముల వీరేశం కు మాత్రమే దక్కుతుంది అని ఒక్కసారి అవకాశం నాకు కల్పిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపినారు.

## పార్తివ దేహానికి పూలమాలేని కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి





**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 9:** నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని ఎల్లయ్య తాడిచెట్టు పై నుండి కింద పడి మరణించడం జరిగింది. సీనియర్ కార్యకర్త అయినటువంటి బత్తిని ఎల్లయ్య, వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపి ఆర్థిక సహాయాన్ని అందించిన నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మరియు చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, చిన్న కోర్పోల్ కాంగ్రెస్ పార్టీ యునానిమస్ సర్పంచ్ బానోతు అనిత-భద్రు నాయక్, చిన్న కొర్పోల్ కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులందరూ పాల్గొన్నారు.

## నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీలో స్వతంత్ర అభ్యర్థి కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి

● నాయకత్వం వహిస్తున్న మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ డిసెంబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ లో స్వతంత్ర అభ్యర్థి కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి గెలుపు పై అహర్నిశలు కృషి చేస్తున్న మారం రాము నాయకత్వంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి , గెలుపు కొరకై మరొక స్వతంత్ర అభ్యర్థి అయిన బొడ్డుపల్లి అజయ్ , తన నామినేషన్ వెనక్కి తీసుకోబోతూ 13 వ, వార్డు సభ్యునిగా కొనసాగుతానని మారం రాము , ఆధ్వర్యంలో స్వతంత్ర అభ్యర్థిగా చేరడం జరిగింది. గరికపాటి కృష్ణారావు, తోట సాంబయ్య, రావుల భాస్కర్ రెడ్డి, ఈదునూరి యాకయ్య, సుధనపు సారయ్య, మహమ్మద్ మదార్ హుస్సేన్, కంటెం అమరేందర్, కందిక వెంకన్న, రాపాక వీరన్న, బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, వడ్డూరి సంపత్, కొంగర సూర్యారావు, జంపాల కేదారి, మహమ్మద్ వలి, డోలి రవి, మూడు సురేష్, గుమ్మడవెల్లి రాజు, పాల్గొన్నారు.

## నన్ను సర్పంచ్‌గా గెలిపిస్తే గెలిపించిన 24 గంటల్లో ఏటి కాలువ మరమ్మత్తులను ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మొదలు పెట్టిస్తాం

జ్యోతి బత్తుల నవీన్ కుమార్ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మాపురం




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి జ్యోతి బత్తుల నవీన్ కుమార్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ లక్ష్మాపురం అక్క చెల్లెలు అన్న తమ్ముళ్లు చదువుకున్న యువతి యువకులు గ్రామ పెద్దలు ఒక్కసారి ఆలోచించి తన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరినారు తనను సర్పంచిగా గెలిపిస్తేస్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పిస్తానని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా ఏర్పాటు చేస్తానని గ్రామంలో ప్రతి గల్లీకి సీసీ రోడ్డు సౌకర్యం కల్పిస్తానని గ్రామంలో నిజమైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని అందిస్తానని నేను మీ నాయకుని కాదు మీ సేవకున్ని లక్ష్మాపురం గ్రామం నుంచి కొత్తగూడెం వరకు సిసి రోడ్డు మార్గం ఏర్పాటుచేసిన చరిత్ర ఎమ్మెల్యే వేముల వీరేశం కు మాత్రమే దక్కుతుంది అని ఒక్కసారి అవకాశం నాకు కల్పిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపినారు

# గ్రామాలలో మారని దొరల పెత్తనం

● దొరల కనుసన్నలలోనే అభ్యర్థుల నియామకం



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 9:** స్వాతంత్రం సిద్ధించి ఏంటి గడుస్తున్న ఇంకా గ్రామాల్లో దొరల పెత్తనం కొనసాగుతూనే ఉంది. గ్రామాలలో దొరల కనుసనల్లో అభ్యర్థి నియామకం సాగుతున్నాయి. దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు ఒర్రే బాలకృష్ణ తన ఆవేదన వ్యక్తం చేస్తూ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గూడూరు మండలం గోవిందాపురం గ్రామంలో ఈ తంతు సాగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతును నొక్కేస్తున్న తంతు సాగుతుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గత అనేక పర్యాయాలు దొరల పెత్తనంలోనే తమ అనుచరులను, అనుకూలంగా ఉన్నవారిని సర్పంచ్ అభ్యర్థులుగా నిలబెడుతూ ప్రజాస్వామ్యాన్ని అబాస పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎదురు తిరిగిన వారిని రకరకాలుగా వేధిస్తున్నారని ఇంకా ఎప్పుడు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక జరిగి ప్రజలు స్వేచ్ఛగా తాము నచ్చిన అభ్యర్థిని ఎన్నిక చేసుకునే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు, ప్రజాస్వామ్యవాదులు దీనిపై దృష్టి సారించాలని ఆయన కోరారు.

# బాల్య వివాహాల విముక్తి భారత్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**తొలి అక్షరం/ మిర్యాలగూడ/ డిసెంబర్ 09:** మిర్యాలగూడ పట్టణంలో "జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" " అశ్రీత స్వచ్చంధ సంస్థ "ఆధ్వర్యంలో బాల్య వివాహలకు వ్యతిరేకంగా 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా రూపొందించిన "బాల్య వివాహాల విముక్త్ భారత్ " పోస్టర్ ను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తన క్యాంప్ ఆఫీస్ నందు ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రిత స్వచ్ఛంద సంస్థలో బాల్య వివాహాల నిర్మూలన గురించి 100 రోజుల క్యాంపై నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది ఈ క్యాంపెయిన్ ద్వారా చిన్నపిల్లలకు వివాహాలు చేయకూడదని మంచి అవగాహన అనేది ప్రజల్లో రావడం జరుగుతుందిఅదేవిధంగా బాల్యా వివాహ "నిరోధక చట్టం 2006 " ప్రకారంగా 18 సంవత్సరాలు అమ్మాయికి, 21 సంవత్సరాలు అబ్బాయికి నిండ కుండా వివాహం చేసినట్లయితే చట్ట ప్రకారం 1లక్ష రూపాయల జరిమానా 2 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. అనేది చట్టం తెలియజేస్తుంది కాబట్టి ఈ బాల్య వివాహం నిషిద్ధ చట్టం బాలలకు రక్షణగా ఉంటుంది దీని ద్వారా బాలలు వారి జీవితంలో ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశం ఉంటుంది కాబట్టి సమాజంలో ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలు జరగకుండ సంహకరించ వలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఆశ్రిత స్వచ్ఛంద సంస్థ సామజిక కార్యకర్త కవిత , మిర్యాలగూడెం నియోజవర్గ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# శాంతియుతంగా ఎన్నికలు నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 9:** జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల తొలివిడత ఎన్నికలు శాంతియుత, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వైద్యులు శబరిష్ తెలిపారు. మంగళవారంజిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ శబరీష్ వీడియో కానారేన్స్ నిర్వహించి పలు సూచనలు చేసారు.పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతిభద్రతలు ద ృఢంగా ఉండేలా సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ఉదయం నుంచే పోలీసులు తమ స్థానాల్లో చేరి, ఓటర్లు ప్రశాంతంగా ఓటు వేయడానికి అన్ని రకాల సౌకర్యాలు మరియు భద్రతా చర్యలను ఎంచుకుంటారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం అన్నారు. అవసరం లేకుండా తిరిగే వ్యక్తులను పర్యవేక్షిస్తూ, అనుమానాస్పద చర్యలు కనబడితే వెంటనే స్పందించాలని అన్నారు.సెన్సిటివ్, హై సెన్సిటివ్ పోలింగ్ స్టేషన్లలో అదనపు పికెటింగ్, వీడియో రికార్డింగ్, స్ట్రైకింగ్ ఫోర్సులు ఏర్పాటు చేయబడ్డాయి. పోలింగ్ స్టేషన్‌లో ప్రచార సామగ్రి, మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు తీసుకురావడం అనుమతించబడదని తెలిపారు. మహిళలు, వ ృద్ధులు, దివ్యాంగులకోసం ప్రత్యేక క్యూలైన్లు అమల్లో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు.పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను కఠిన భద్రతా చర్యల మధ్య రిసీవింగ్ సెంటర్లకు తరలిస్తారు. రూట్ మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉండి, ఎటువంటి అప్రతీక్షిత ఘటనలు జరగకుండా నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. బ్యాలెట్ బాక్స్ రవాణాలో ఉండే ఏ టీమ్‌కైనా తమ స్థానాన్ని విడిచి వెళ్లే అవకాశం లేదన్నారు.పోలీస్ కమ్యూనికేషన్ సిస్టమ్స్, వైర్‌లెస్, VHF సెట్లు పూర్తిగా పని చేయాలి. మొబైల్ పార్టీలు, పికెట్స్, చెక్ పోస్టులు, బాండోబస్తు టీమ్స్ అన్ని సమయాల్లో అలర్ట్‌లో ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల రాకపోకలు, రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్ కంట్రోల్ అన్నీ సక్రమంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.జిల్లాలో ఎక్కడైనా ఉద్రిక్తత, గుంపుల గుమికూడింపు, బెదిరింపులు, ఓటర్లపై ఒత్తిడి వంటి పరిస్థితులు ఏర్పడితే వెంటనే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలను భంగం కలిగించే ఏ వ్యక్తికైనా అవకాశం ఇవ్వొద్దన్నారు.ఎన్నికల కోడ్ ద ృశ్య ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం నిషేధం అని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనియా జరుగకుండా ప్రశాంతమైన వాతావరణం లో జరిగేందుకు ఎన్నికల బందోబస్తులో ( 05) డిఎస్పీలు, (16)ఇన్స్పెక్టర్లు, (60) ఎస్.ఐలు మొత్తం 1000 మంది పోలీస్ సిబ్బంది మొదటి విడుత ఎన్నికలలో విధిలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.మొత్తం జిల్లాలోని పౌరులు ఎన్నికలను ప్రజాస్వామ్య పండుగగా భావించి ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ, పోలీసుల సూచనలను పాటించి సహకరించాలని కోరారు.

# ఒక్క అవకాశం కల్పించండి

● రామన్నపేటకు పూర్వ వైభవం తీసుకువస్తా

● గరిక సత్యనారాయణ సర్పంచ్ అభ్యర్థి రామన్నపేట











**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నుండి క్రిస్టియన్ కాలనీ ఎంప్లాయిస్ కాలనీలో ప్రచారం నిర్వహించిన సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లిగరికె సత్యనారాయణ లి. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, కొమ్ము నాగరాజు గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి బాలగోని మల్లయ్య వీరమల్ల వెంకటయ్య ఊట్కూరి భగవంతు గంగాపురం యాదయ్య సిహెచ్ మల్లేష్ వుట్కూరి కృష్ణ ఎన్నికల రమేష్ ఐలాపురం నరసింహ ఊటుకూరు శంకర్ పల్లె మల్లేష్ గంగాపురం నవీన్ ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

● కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 9:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కలని సహకారం చేసిన రాష్ట్ర ప్రధాన, ఏఐసీసీ మాజీ చీఫ్ సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను టిపిసిసి ఉపాధ్యక్షురాలు హను మాండ్ల ఝాన్సీ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిల ఆదేశాల మేరకు మంగళవారం తొర్రూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా సోమ రాజశేఖర్ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల ఆకాంక్షను, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరికను, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి రుణపడి ఉంటుందన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం,ఆహార భద్రత,విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం వంటి సంక్షేమ చట్టాలను తెచ్చిందని, సోనియా గాంధీ జీవితం కరుణ సమగ్రత ధైర్యానికి ప్రతీక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జలకం శ్రీనివాస్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, వెంకటాచారి, భూసాని రాము, చాపల అనిత, నర్కుటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, వెంకన్న యాదవ్,వెలుగు మహేశ్వరి,జంజిరాల మనోహర్, కల్లూరి కుషాల్, తాళ్లపల్లి రమేష్, రాంబాబు, నరేష్, నదిగడ్డ మధు, మహేష్, యశోద తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం కల్పించండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి: ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రామన్నపేట మండలం సిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సిరిగిరెడ్డి అరుంధతి – నర్సిరెడ్డి వార్డు సభ్యులకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ఆర్థిక సహాయం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 9:** తొర్రూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సూర్నం డాక్టర్ రామ నరసయ్య ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ పరిధిలోని దంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఐత వినయ్ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో అతని తల్లి మానసిక స్థితి సరిగా లేక మూడు సంవత్సరాల క్రితం ఇంటి నుండి ఎటో వెళ్లిపోయింది.అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే అని తెలుసుకున్న డాక్టర్ రామ నర్సయ్య మనసు కలత చెందివారి ఇంటికి వెళ్లి రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయము అందించి నానమ్మకు చీర, బ్లాంకెట్, మునిగిలవేడు పాఠశాలలో సౌండ్ సిస్టం పంపిణీ చేసి పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పరీక్ష ఫ్యాడులు, నోటు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. ఆర్సి దామెర సరేష్, జెడ్ సి చీదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,క్లబ్ పాస్ట్ సెక్రెటరీ తమ్మి రమేష్ పాల్గొన్నారు.

## ఆలమూరులో గర్భిణులకు వైద్య పరీక్షలు

**తొలి అక్షరం/రుద్రవరం:** మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ అమర్నాథరెడ్డి, డాక్టర్ నాగశ్రీజా రెడ్డిఆరోగ్య కేంద్రం పరిధిలోని 28 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన భాగంగా.. వారికి రక్త, బిపి, షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, రక్త వర్గ నిర్ధారణ, హెచ్ఐవి, హెచ్‌బిఎస్ఎజి తదితర పరీక్షలను ప్రయోగశాలలో ఉచితంగా నిర్వహించారు.

# ప్రతి పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి






- ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చోటిస్తే మోసపోతాం

- టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 9:** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని,పంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.పంచాయతి ఎన్నికల సందరరేగా మంగళవారం మండలంలోని వెలికట్ట, ఫతేపురం, పోలేపల్లి, మడిపల్లి, సోమారం గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు సోమారపు పూలమ్మ, ఇట్టే ప్రభాకర్ రెడ్డి, పయ్యావుల కళావతి, వెన్నెం సోమిరెడ్డి, చింతకుంట్ల పారిజాతం ల గెలుపు కోసం ఆయా గ్రామ పంచాయతీలలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్ళు, కోలాటాలతో ఝాన్సీ రెడ్డికి ఘన స్వాగతం పలికారు.ఈ సందరరేగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.గ్రామాలు అభివ ృద్ధి చెందాలంటే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, గ్రామ అభివ ృద్ధి కోసం కట్టుబడి పని చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. సంక్షేమ పథకాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీపై ఉందని అభివ ృద్ధి చేసే బాధ్యత మాకు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో టిపిసిసి మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,మహిళ మండల నాయకురాలు మాలోత్ సునీత రాజేందర్,వివిధ గ్రామాల ఇన్చార్జులు పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, దేవేందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహేష్ యాదవ్, లక్ష్మి, రాణి, సిరికొండ లక్ష్మి,గ్రామ నాయకులు చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ రెడ్డి,దేవేందర్ రాజు, ఇంద్రారెడ్డి, నాగిరెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, వెంకన్న, ఆకుల రవి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



# గెలిపించండి సేవకురాలిగా పనిచేస్తా...

● అమ్మాపురం బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ముద్దం సునీత వీరారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 9:** ఓట్లు వేసి గెలిపించండి.. సేవకురాలిగా పనిచేస్తానని అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఇంటింటికి తిరుగుతూ పుట్ బాల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అమ్మాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతే తన ధ్యేయమని, గ్రామంలో నెలకొన్న సమస్యలు తన సమస్యలుగా భావించి పరిష్కరించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మాపురం మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మాజీ ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కడారి జయసింహ రెడ్డి, నరసింహారెడ్డి, తీగల సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

● నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తా...


● గర్ధాసు విక్రమ్ సర్పంచ్ అభ్యర్థి ఇంద్రపాలనగరం






**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలిపినారు గ్రామంలో నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని గ్రామంలో అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం అందరి ఐక్యమత్యంతో ముందుకు సాగుతానని ఒక యువ నాయకునికి అవకాశం కల్పించాలని గ్రామంలో డిగ్రీ ఆ పై స్థాయి చదివిన అన్న తమ్ములకు అక్క చెల్లెళ్లకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తానని గ్రామంలో పెద్దలను అక్క చెల్లెలను అన్నాతమ్ములను ఆత్మీయ బంధువులను అందరిని కలుపుకొని వారి సలహాలు సూచనలు తీసుకొని ఐక్యమత్యంతో గ్రామాన్ని అభివృద్ధి చేసి మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా చూపిస్తానని ఒక యువ నాయకునిగా మీ ముందుకు ఇంద్రపాలనగర ప్రజలే నా దేవుళ్ళుగా భావిస్తూ ఒక్కసారి ఇంద్రపాలనగరం సర్పంచ్ గా అవకాశం కల్పించాలని కోరుతూ మీ గర్దాస్ విక్రమ్ సర్పంచ్ అభ్యర్థి ఇంద్రపాలనగరం

# గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వస్తున్న.. పూస బాల నరసింహ సర్పంచ్ అభ్యర్థి ఇంద్రపాలనగరం




**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం సర్పంచ్ అభ్యర్థి పూస బాల నరసింహ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో సుమారు 3000 ఎకరాల వరి పంట పండుతుంది అట్టి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సుమారు పది ఎకరాల భూమిని కేటాయిస్తానని చిన్న కారు రైతులకు ప్రైవేట్ ఫండ్ ఏర్పాటుచేసి దున్నకాల సమయంలో నాట్ల సమయంలో వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరుగుతుందని గ్రామంలో ప్రతి గల్లీకి సిసి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తానని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని గ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చూస్తానని ప్రధాన రోడ్డు స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో 20 ఫీట్ల రోడ్డు సిసి రోడ్డు ఒక కోటి 20 లక్షల ఏర్పాటు చేస్తానని రోడ్డుకు ఇరువైపులా ప్రధాన కూడళ్లలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేస్తానని గత ప్రభుత్వం గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని తనకు అవకాశం కల్పిస్తే గ్రామపంచాయతీ కట్టి సుమారు 55 సంవత్సరాలు అవుతుంది అట్టి గ్రామపంచాయతీని స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం స్థానిక ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో నూతన బిల్డింగును నిర్మించి ఒక మోడల్ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలిపినారు కన్నతల్లి లాంటి గ్రామం రుణం తీర్చుకోవడానికి ఒక్క అవకాశం కల్పించాలని తెలిపినారు

# నేను మీ నాయకుడిని కాదు మీ సేవకుడిని కంచి మధుసూదన్‌సర్పంచ్ అభ్యర్థి శోభనాద్రిపురం



**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 9:** రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కంచి మధుసూదన్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూనేను మీ నాయకుడిని కాదు మీ సేవకున్ని తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరినారు తనను సర్పంచ్ గా గెలిపిస్తేగ్రామంలో పర్మినెంట్ త్రాగునీరు సమస్య లేకుండా చేస్తాననిఆసిఫ్ నగర్ కాలువ కట్టపై రైతులకు ఇబ్బంది లేకుండా రోడ్డును వెడల్పు చేస్తాననిగ్రామానికి గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరింప చేస్తాననిగ్రామంలో పారిశుద్ధ సమస్య లేకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేసిగ్రామంలో సెలోఫోన్ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తాననిచదువుకున్న మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గ్రామంలో మీసేవ కేంద్రం ఏర్పాటు చేస్తానని చదువుకున్న యువకుల కోసం గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేసి వారిని వివిధ ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తానని తెలిపినారుప్రధానంగా చెరువు కింద ఊర కాలువ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం కృషి చేస్తాననిగ్రామంలో వీధిలైట్ల సమస్య లేకుండా చేస్తానని ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాన్ని నిజమైన పేదవాడికి అందే విధంగా చూస్తానని ఒక్కసారి తనను ఆదరించి కన్నతల్లి లాంటి గ్రామం యొక్క రుణం తీర్చుకోవడానికి అవకాశం కల్పించాలని తెలిపినారు

# మాట ఇచ్చి... ఆచరణలో చూపిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సోనియా గాంధీ జయంతి సందరరేగా షాద్‌నగర్‌లో చెస్ టోర్నమెంట్

క్రీడాకారుల ప్రగతికి అసమాన సహకారం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో టౌన్ లెవెల్ చెస్ నిర్వహణ

చదరంగం క్రీడలో మెరిసిన టాప్ 10 విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులు, నగదు బహుమతులు ప్రధానం

ప్రతిభావంతులకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందించడం శుభ పరిణామం

షాద్ నగర్ చెస్ మాస్టర్, జర్నలిస్ట్ వానరసి జగన్

ఎమ్మెల్యే సహకారంతో చదరంగం షాద్ నగర్ చెస్ లెవెల్ ఏర్పాటు

ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డుల ప్రదానం








**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 09:** సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శాసనసభ సభ్యుడు వీర్ల పల్లి శంకర్ సహకారంతో షాద్ నగర్ టౌన్ లెవెల్ చెస్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని "సాయి రాజా కన్వెన్షన్" హాల్ లో నిర్వాహకుడు వానరాశి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై జ్యోతి ప్రజ్వాలతో చదరంగం పోటీలను ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా చెస్ ప్రియులు ఈ పోటీలలో దాదాపు 200 మంది వరకు పాల్గొన్నారు. టాప్ టెన్ లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన పదిమంది విజేతలకు బహుమతులు, నగదు ప్రోత్సాహం, ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. **విద్యతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం ఇవ్వండి** మాట్లాడిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అభివృద్ధి చెందాలి. విద్యార్థులు క్రీడల్లో మెరిసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించాలని ఆశిస్తున్నాను. క్రీడల్లో నైపుణ్యం, చదువులో పట్టుదలతో మంచి ఉద్యోగాలు పొందుతూ నియోజకవర్గానికి కీర్తి తేవాలని యువతను ప్రోత్సహించారు. ఆయన తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ క్రీడాకారులకు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.నియోజకవర్గ యువత భవిష్యత్తు కోసం క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న నిరంతర కృషి నిజంగా స్తుతిపాత్రం. మాట ఇచ్చి, దాన్ని ఆచరణలో చూపిన ఆయన నిజమైన ప్రజా సేవకుడిగా నియోజకవర్గంలో నిలిచారని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. భవిష్యత్తులో క్రీడారంగానికి మరింతగా కృషి చేశామని , దానికి తగ్గట్టుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందరరేగా చెస్ అకాడమీ నిర్వాహకుడు మాట్లాడుతూ...షాద్‌నగర్ నియోజకవర్గంలో క్రీడల పట్ల అపారమైన అభిమానం కలిగిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తమ హామీని ఆచరణలోకి తెచ్చి మళ్లీ మాట నిలబెట్టుకున్నారు.క్రీడాకారులకు మరియు క్రీడా సంస్థలకు ఆర్థిక సహాయం చేయడంతోపాటు, పట్టణ స్టేడియం అభివృద్ధికి అత్యంత అవసరమైన నిధులను మంజూరు చేయించడం ద్వారా క్రీడా రంగానికి చేస్తున్న సేవను నిరూపించుకున్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇటీవలే షాద్‌నగర్ పట్టణ స్టేడియం సమగ్ర అభివృద్ధి కోసం రూ. 2.75 కోట్ల నిధులను మంజూరు చేయించడంతో పెద్ద హామీని ఆచరణలోకి తెచ్చారు. ఇది నియోజకవర్గంలో క్రీడా సదుపాయాలను మరింత మెరుగుపరచడానికి దారి తీస్తుంది.ఇంతకు ముందు ప్రతి సంవత్సరం క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యే, ఆ హామీని కూడా నిలబెట్టుకున్నారు. క్రీడారంగాలను ప్రోత్సహించేందుకు షాద్‌నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్‌కు చెస్ బోర్డులు, టైమర్లు, సామగ్రిని ఇటీవల కాలంలో అందించారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు తనవంతుగా సహకారం అందించి మంగళవారం పెద్ద ఎత్తున షాద్‌నగర్ టౌన్ చెస్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో చెస్ క్రీడా రంగానికి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. **విజేతలు వీరే..** మొదటి బహుమతి సుమిత్ రెడ్డి, ద్వితీయ బహుమతి కార్తికేయ, తృతీయ బహుమతి శ్రీ హర్షిత్, 4 వ బహుమతి ఉషస్విని, 5 వ బహుమతి నిహాల్, 6వ బహుమతి ప్రియంబడా నంద, 7 వ బహుమతి వేధాదిత్య, 8వ బహుమతి శివ, 9వ బహుమతి భాను తేజ 10వ బహుమతి ఆయుష్మాన్ లకు బహుమతులు వరించాయి.

# జాతీయస్థాయి కరాటే పోటీలకు మిర్యాలగూడ ఎస్సార్

డీజే విద్యార్థుల ఎంపిక: ప్రిన్సిపల్ డాక్టర్ జానీ



**తొలి అక్షరం/మిర్యాలగూడ/ డిసెంబర్09:** రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు మిర్యాలగూడ ఎస్ ఆర్ డి జి విద్యార్థులు ఆదివారం ఎల్బీనగర్ హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో sk హుజ్ర 8వ తరగతి, బంగారుపత కాలు, ఎస్ కే హాజీ బాబా ఏడవ తరగతి, బంగారు, కాంస్య పత కాలు, టి అఖిల్ ఏడవ తరగతి రెండు రాష్ట్ర పత కాలు, సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమని ప్రిన్సిపల్ జానీ అన్నారు. పత కాలు సాధించిన విద్యార్థులను బి ఎం ఎస్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మధు ని పాఠశాల ప్రిన్సిపల్ జానీ, జోనల్ఇంచార్జిస్నేహలత, ఉపాధ్యాయ బృందం అభినందించారు

# పెద్ద తండాలో భార్య సర్పంచ్, భర్త ఉప సర్పంచ్

**తొలి అక్షరం/వరంగల్, డిసెంబర్ 9 :** వరంగల్ జిల్లా సంగెం మండలం పెద్ద తండా పంచాయతీలో భార్యభర్తల జంట ఏకగ్రీవంగా ప్రజాప్రతినిదులయ్యారు.ఎస్టీ మహిళా రిజర్వేషన్ల ఈ పంచాయతీలో సర్పంచ్ పదవికి గుగులోతు వినోద ఒక్కరే నామినేషన్ వేయడముతో ఏకగ్రీవం కాగా, వార్డుల్లో కూడా ఒక్కో నామినేషన్ మాత్రమే రావడముతో మొత్తం పంచాయితీ ఏకగ్రీవమైంది.ఉపసర్పంచ్ గా వినోద భర్త గుగులోతు రవీందర్ నాయక్ సోమవారం ఏకగ్రీవంఅయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్ద తండా ను అన్ని రకాలుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో అభివృద్ధి చేస్తామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని వెల్లడించారు.



# సోనియా గాంధీ జన్మదినాన్ని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం ఘనంగా నిర్వహణ..

**తొలి అక్షరం/కరీంనగర్ డిసెంబర్ 9:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (AICC) చైర్‌పర్సన్ సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని తీగల వంతెన సమీపంలోని షేర్ అలీ దర్గాలో విశేషంగా వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా షేర్ అలీ బాబా దర్గాలో పూల చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు చేసి, తరువాత మిఠాయిల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మొహమ్మద్ తాజుద్దీన్, సోనియా గాంధీ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూవారి భర్త రాజీవ్ గాంధీ దేశ సేవలో ఉగ్రవాదుల చేతిలో బలి అయినా, సోనియా గాంధీ నిస్వార్థంగా దేశ ప్రయోజనాల కోసం పోరాడారని తెలిపారు. ఆమెకు ప్రధాని పదవి దక్కే అవకాశం ఉన్నప్పటికీ, ఆ అవకాశాన్ని వదులుకుని, సిక్కు మైనారిటీ వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత డా. మన్మోహన్ సింగ్ కి వరుసగా రెండు సార్లు ప్రధానమంత్రి పదవి దక్కేలా చేసిన ఘనత సోనియా గాంధీదేనని పేర్కొన్నారు.

# ఏటూరునాగారంలో ఘోర రోడ్డు ప్రమాదం

● ఒకరు మృతి, పలువురికి గాయాలు



**తొలి అక్షరం/ఏటూరునాగారం,డిసెంబర్ 09:** ఏటూరునాగారంలో గురువారం ఉదయం జరిగిన భయంకర రోడ్డు ప్రమాదం స్థానికులను కలచివేసింది. చిన్నబోయినపల్లి వద్ద వెంకటాపురం దిశగా రహదారి దాటుతున్న ఇద్దరు వ్యక్తులను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.సాక్షుల తెలిపిన వివరాల ప్రకారం, సంజీవరెడ్డి అనే వ్యక్తి బైక్‌పై మరో వ్యక్తితో కలిసి రోడ్డు దాటుతుండగా, అదే దిశగా వేగంగా వస్తున్న ఆర్టీసీ బస్సు వారిని తప్పించబోయి అదుపు తప్పింది. ఈ ప్రయత్నంలో బస్సు నేరుగా బైక్‌పై దూసుకెళ్లడంతో సంజీవరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. అతని తోటి వ్యక్తి తీవ్రమైన గాయాలతో నేలకూలాడు. అతన్ని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది.బైక్‌ను ఢీకొట్టిన తర్వాత కూడా బస్సు ఆగక, రహదారి పక్కనున్న ఒక ఇంటిపైకి దూసుకెళ్లింది. దీంతో ఇంటి గోడ భాగం ధ్వంసమై, బస్సులోని కొన్ని ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.ప్రమాదం తర్వాత పరిస్థితిని సమీక్షించడానికి పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేశారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమా? లేదా యాంత్రిక లోపమా? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరగుతున్నందున రహదారి వద్ద ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# శ్రీలంకతో భారత్ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్

**భారత మహిళల జట్టును ప్రకటించిన బీసీసీఐ**

**కెప్టెన్‌గా వ్యవహరించనున్న హర్మన్‌ప్రీత్ కౌర్**

**స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు**



శ్రీలంక మహిళల జట్టుతో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారత మహిళల జట్టును బీసీసీఐ మంగళవారం (డిసెంబర్ 9) ప్రకటించింది. ఈ సిరీస్‌కు హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. నవంబర్ 2న జరిగిన ప్రపంచ కప్ ఫైనల్‌ను గెలుచుకున్న భారత జట్టు అప్పటి నుంచి విరామం తీసుకుంది. కొంతమంది ఆటగాళ్ళు దేశీయ క్రికెట్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, చాలా మంది ఈ సమయాన్ని విశ్రాంతి తీసుకోవడానికి, తమను తాము రిఫ్రెష్ చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. ఇప్పుడు, శ్రీలంక జట్టు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం భారతదేశాన్ని సందర్శిస్తున్నందున జట్టు విరామం త్వరలో ముగుస్తుంది. ఇది ప్రపంచ కప్ తర్వాత టీమ్ ఇండియాకు మొదటి సిరీస్ అవుతుంది. ఈ జట్టులో వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమైన చాలా మంది క్రీడాకారిణులు కూడా ఉన్నారు. అయితే, అత్యంత ప్రముఖమైన పేరు స్మృతి మంధాన. మంధాన ఇటీవల తన వివాహాన్ని రద్దు చేసుకోవలసి వచ్చింది. నవంబర్ 23న పలాష్ ముచ్చల్‌ను వివాహం చేసుకోవాల్సి ఉంది. కానీ ఆ రోజు అది వాయిదా పడింది. ఆపై రెండు వారాల తర్వాత, మంధాన తన వివాహాన్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఫలితంగా, ఈ పెద్ద వ్యక్తిగత ఎదురుదెబ్బ తర్వాత మంధాన వెంటనే మైదానంలోకి తిరిగి వస్తుందా లేదా విరామం తీసుకుంటుందా అనే దానిపై దృష్టి కేంద్రీకరించబడింది. అయితే, టీం ఇండియా వైస్-కెప్టెన్ తాను తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేసింది. సిరీస్ వివరాలు: భారత్, శ్రీలంక మహిళల జట్ల మధ్య మొత్తం 5 టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్ డిసెంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 30న ముగుస్తుంది. వేదికలు: విశాఖపట్నం, తిరువనంతపురం వేదికలుగా మ్యాచ్‌లు జరగనున్నాయి. జట్టు ఎంపిక: ఈ సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో హర్మన్‌ప్రీత్, స్మృతి మంధానతో పాటు షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి కీలక క్రీడాకారిణులు ఉన్నారు. వికెట్ కీపర్లుగా రిచా ఘోష్, జి. కమలిని ఎంపికయ్యారు. కొత్త ముఖాలుగా శ్రీ చరణి, వైష్ణవి శర్మ జట్టులో చోటు దక్కించుకున్నారు. భారత మహిళల టీ20 జట్టు: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, స్నేహ రాణా, హర్లీన్ డియోల్, అమన్‌జోత్ కౌర్, అరుంధతి రెడ్డి, క్రాంతి గౌడ్, రేణుకా సింగ్ ఠాకూర్, రిచా ఘోష్ (వికెట్



కీపర్), కమలిని (వికెట్ కీపర్), శ్రీ చరణి, వైష్ణవి శర్మ.

# మీడియాపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా..!



హార్దిక్ పాండ్యా గర్ల్‌ఫ్రెండ్ అయిన మహికా శర్మ.. ముంబై లోని భద్ర నుంచి..మెట్లు దిగుతూ బయటకు వస్తుండగా అక్కడ ఉన్న ఫోటోగ్రాఫర్లు.. అసౌకర్యంగా వీడియోలు తీశారు. ఆ వీడియోలు చూసిన.. హార్దిక్ చాలా బాధపడ్డారు. తాను కెమెరాలకు అలవాటు పడిపోయానని..కానీ ఓ మహిళను అలా అసభ్యంగా చిత్రీకరించడం సరైంది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హార్దిక్ తన అభిప్రాయాన్ని ఇన్‌స్టాగ్రామ్.. ద్వారా పంచుకున్నారు. ప్రజల్లో ఉన్నవారిని మీడియా ప్రశ్నించడం. .ఫోటోలు తీయడం సహజమే అని చెప్పారు. కానీ లైమ్‌లైట్ కోసం ఒక మహిళ గౌరవాన్ని దెబ్బతీయడం.. తాను అస్సలు ఒప్పుకోనని అన్నారు. ప్రతి మహిళకు గౌరవం.. వ్యక్తిగత స్పేస్.. ఉండాల్సిందేనని ఆయన గట్టిగా చెప్పారు. హార్దిక్..మహీకా ప్రేమను 2025 అక్టోబర్‌లో అధికారికంగా ప్రకటించారు. అంతకుముందే సోషల్ మీడియాలో వాళ్ల ట్రావెల్ ఫోటోలు, కామెంట్లు చూసి అభిమానులు అనుమానం వ్యక్తం చేశారు. తర్వాత హార్దిక్ తన పుట్టినరోజు ముందు బీచ్ ట్రిప్..పూజ ఫోటోలతో సంబంధాన్ని ఖరారు చేశారు. మహీకా శర్మ 24 ఏళ్ల.. యువ మోడల్. ఆమె యోగా ట్రైనర్‌గా కూడా పనిచేస్తోంది. ఫ్యాషన్ డిజైనర్లతో పని చేసింది. ఎకనామిక్స్, ఫైనాన్స్‌లో చదువుకుని డిగ్రీ కూడా పొందింది. వీరిద్దరి ప్రేమకు అభిమానులు సోషల్ మీడియాలో మంచి మద్దతు ఇస్తున్నారు. ఇటీవల మహీకా చేతికి పెద్ద ఉంగరం కనిపించడంతో నిశ్చితార్థం వార్తలు కూడా వినిపించాయి. అయితే తాను కేవలం ఆభరణాలు ఇష్టపడతానని ఆమె నవ్వుతూ ఆ వార్తలకు చెక్ పెట్టింది.

# పాండ్యా స్థానాన్ని ఎవరూ రీప్లేస్ చేయలేరు

**టీమిండియా మాజీ కోచ్ సంజయ్ బంగర్**



దక్షిణాఫ్రికాతో జరగబోయే ముఖ్యమైన టీ20 అంతర్జాతీయ సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పై భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హార్దిక్ జట్టులో 'ఇర్రిప్లేసబుల్' అంటే, ఎవరూ భర్తీ చేయలేని ఆటగాడు అని బంగర్ అభివర్ణించారు. వికెట్ల మధ్యలో వేగంగా పరుగులు చేయగల సామర్థ్యం, అలాగే నలుగురు ప్రధాన పేసర్లలో ఒకరిగా తన కోటా అయిన నాలుగు ఓవర్లను పూర్తి చేయగల సత్తా హార్దిక్‌కు ఉంది. ఈ ప్రత్యేకమైన సమతుల్యత కారణంగా భారత జట్టులో అతని స్థానం అత్యంత ముఖ్యమైనదని బంగర్ స్పష్టం చేశారు. సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. "హార్దిక్ పాండ్యా బౌలింగ్, బ్యాటింగ్‌లలో జట్టుకు అందించే సమతుల్యత చాలా అద్భుతమైనది. అతను లోయర్ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేయగలడు, అదే సమయంలో నలుగురు పేసర్లలో ఒకరిగా నాలుగు ఓవర్లు వేయగలడు. ఈ కారణంగానే టీమిండియాలో అతని స్థానం అసాధారణమైనది, దానిని ఎవరూ భర్తీ చేయలేరు" అని తెలిపాడు. టీమిండియా రాబోయే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 కోసం సన్నాహాలు చేస్తున్న తరుణంలో, హార్దిక్ పాండ్యా పాత్ర మరింత కీలకంగా మారుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అతను పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండి, బ్యాట్, బాల్‌తో రాణిస్తే, భారత్ జట్టుకు అది గొప్ప బలాన్ని ఇస్తుందనడంలో సందేహం లేదు. దక్షిణాఫ్రికాతో జరిగే ఈ టీ20 సిరీస్.. హార్దిక్ పాండ్యా తన ఫామ్, ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవడానికి, జట్టులో తన 'ఇర్రిప్లేసబుల్' హోదాను మరోసారి నిలబెట్టుకోవడానికి ఒక మంచి వేదిక కానుంది

# నాకు ప్రశాంతత అంటే అది కాదు!

**• స్మృతి మంధాన ఆసక్తికర పోస్టు**



టీమ్‌ఇండియా క్రికెటర్ స్మృతి మంధాన పెళ్లి రద్దు చేసుకున్న మరుసటిరోజే ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఈ పోస్టుకు ఆసక్తికరమైన క్యాప్షన్ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తోంది.పలాశ్ ముచ్చల్?తో వెడ్డింగ్ క్యాన్సిల్ చేసుకుంటున్నట్లు అదివారం ప్రకటన చేసిన మంధాన, మరుసటి రోజే సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసింది. అయితే ఈ పోస్ట్ ప్రమోషన్?కు సంబంధించింది. ఓ బ్రాండ్?ను ప్రమోట్ చేస్తున్న ఆమె ఎండార్స్?మెంట్?కు సంబంధించిన వీడియోను తన ఇన్?స్టాగ్రామ్? అకౌంట్?లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్?కు "నాకు ప్రశాంతత అంటే మౌనం కాదు, నియంత్రణ" అంటూ రాసుకొచ్చింది. దీంతో ఈ క్యాప్షన్ అందర్నీ ఆకర్షిస్తుంది. ఆమె లైఫ్?లో ప్రస్తుత పరిస్థితిని ఉద్దేశించే ఇలా రాసిందంటూ ఫ్యాన్స్ అంటున్నారు. అలాగే జరిగింది మర్చిపోయి, ముందుకు సాగుతూ కెరీర్?లో ఇంకెంతో సాధించాలంటూ కామెంట్ చేస్తున్నారు. అయితే మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్?తో తన వివాహం రద్దు చేసుకున్నట్లు రీసెంట్?గా మంధాన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేసింది. "గత కొన్ని వారాలుగా నా జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేను మాట్లాడటం ముఖ్యమని భావిస్తున్నా. నా గురించి అన్నీ గోప్యంగా ఉండాలని భావించే వ్యక్తిని నేను. కానీ, వివాహం రద్దయిందని స్పష్టం చేయాలనుకుంటున్నా. ఈ విషయాన్ని ఇక్కడితో ముగిస్తారని భావిస్తున్నా. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించి ముందుకు సాగేందుకు స్పేస్ ఇవ్వాలని కోరుతున్నా. భారత్ తరఫున మరిన్ని మ్యాచ్‌లు ఆడి ట్రోఫీలు గెలిచేలా కృషి చేస్తా. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు. ముందుకు సాగవలసిన సమయం ఇది" అని మంధాన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్?లో రాసుకొచ్చింది. "నేను జీవితంలో ముందుకు వెళ్లాలని నిశ్చయించుకున్నాను. ఆధారాల్లేని వదంతులను ఈజీగా నమ్మకూడదని కోరుతున్నా. ఇది నా జీవితంలో అత్యంత కష్టసమయం. ఆధారాల్లేని ఈ వదంతులు వ్యాప్తి చేసేముందు ముందు ఒక్కసారి ఆలోచించాలి. ఇలాంటి అంశాల్లో మన మాటలు అవతలి వ్యక్తిని బాధిస్తాయనే విషయాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. నా ప్రతిష్ఠకు భంగం కలిగించే, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై మా లీగల్ టీమ్ చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది. ఈ కష్ట సమయంలో నాకు అండగా నిలిచినవారికి ధన్యవాదాలు" అని పలాశ్ మచ్చల్ తన ఇన్?స్టా స్టోరీలో రాసుకొచ్చారు. కాగా, ఈ ఇద్దరి పెళ్లి గతనెల 23న జరగాల్సింది. కానీ, ఆ రోజు మంధాన తండ్రి శ్రీనివాస్ ఆనారోగ్యానికి గురవ్వడంతో పెళ్లి వాయిదా పడింది. ఆ తర్వాత స్మృతిని కించపరుస్తూ పలాశ్ ఇంకో అమ్మాయితో చనువుగా చాటింగ్ చేశాడని ఆరోపిస్తూ కొన్ని స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. దీనిపై ఇరు కుటుంబాలు స్పందించలేదు. అనంతరం తమ పెళ్లి రద్దు చేసుకున్నట్లు మంధాన- పలాశ్ వేర్వేరుగా ప్రకటన విడుదల చేశారు.

# ముగిసిన భారత్ బ్యాటింగ్.. సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే

కటక్‌లోని బారబతి వేదికగా భారత్, సౌతాఫ్రికా తొలి టీ20 మ్యాచ్ జరుగుతుంది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ కు దిగిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి.. 175 పరుగులు చేసింది. భారత బ్యాటర్లలో హార్దిక్ పాండ్యా(59) అర్ధ సెంచరీతో రాణించాడు. తెలుగు కుర్రాడు తిలక్ వర్మ 26, అక్షర్ పటేల్ 23 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగిడి ఎంగిడి మూడు వికెట్లు తీసి.. భారత్ ను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అలానే సిపంమ్లా రెండు, డొనొవన్ ఫెరియెరా ఒక వికెట్‌ను పడగొట్టారు.ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(4), అభిషేక్ శర్మ(17) స్వల్ప పరుగులకే ఔటయ్యారు. భారత్ 5 పరుగుల వద్ద గిల్ వికెట్ ను కోల్పోయింది. ఒక బౌండరీ కొట్టిన గిల్.. ఎంగిడి బౌలింగ్‌లో మార్కో యాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అలానే కెప్టెన్ సూర్య కుమార్ కూడా కేవలం 11 పరుగులే చేసి పెవిలియన్ చేరాడు. దీంతో 17 పరుగులకే భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. మరోవైపు ఆచితూచి ఆడుతున్న.. తిలక్ వర్మతో కలిసి 23 బంతుల్లో 31 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.స్లోగా అయినా భారత్ స్కోర్ కదలుతుందని భావించి తరుణంలో 48 పరుగుల వద్ద అభిషేక్ శర్మ(17) సిపంమ్లా బౌలింగ్ లో ఔటయ్యాడు. తిలక్ వర్మ, అక్షర్ పటేల్ కాసేపు వికెట్లు పడకుండా ఆపారు. సౌతాఫ్రికా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు రావడం నెమ్మదించింది. 78 పరుగుల వద్ద తిలక్ వర్మ కూడా ఔటయ్యాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్ వచ్చిన హార్దిక్ పాండ్యా(59లి) అర్ధ శతకంతో అజేయంగా నిలిచాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. పాండ్యా మాత్రం మరోవైపు నుంచి పరుగులు రాబడుతున్నాడు. చివర్లో శివమ్ దూబే(11), జితేశ శర్మ(10) రాణించడంతో టీమిండియా.. ప్రొటీస్ జట్టు ముందు 176 పరుగుల టార్గెట్‌ను ఉంచింది.



# టీమిండియా కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు

సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. మంగళవారం కటక్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు సిద్ధమయ్యాయి. ఈ సిరీస్‌లో టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. టీ20 ప్రపంచకప్ 2026 కావాల్సిన కాంబినేషన్‌ను ఈ సిరీస్‌తో సెట్ చేసుకోవాలని సూచించాడు. ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధించాలంటే ఐదుగురి ఆటగాళ్లను తప్పకుండా తుది జట్టులో ఆడించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. 'శుభ్‌మన్ గిల్ రీఎంట్రీతో సంజూ శాంసన్ మూడో స్థానంలో ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. ఫస్ట్ డౌన్‌లో సూర్య లేదా తిలక్ వర్మను ఆడించవచ్చు. సంజూను మూడో స్థానంలో ఆడించాలి. కానీ శుభ్‌మన్ గిల్ రాకతో అతనికి అవకాశాలు సన్నగిల్లాయి. గతంలో ఓపెనర్ కమ్ కీపర్‌గా రాణించి సత్తా చాటిన సంజూకు జట్టులో చోటు లేని పరిస్థితి నెలకొంది. ఓపెనర్‌గా స్పెషలిస్ట్ బ్యాటర్ అయిన గిల్ ఎంట్రీతో.. మిడిలార్డర్‌లో ఆడే వికెట్ కీపర్ కమ్ ఫినిషర్ భారత జట్టుకు అవసరం ఉంది. ఈ సిరీస్ భారత బ్యాటర్ల పాత్రపై మేనేజ్‌మెంట్ స్పష్టతతో ఉంటుందని ఆశిస్తున్నా. భారత బ్యాటింగ్ లైనప్‌కు తగ్గట్లుగానే సౌతాఫ్రికా ఆడనుంది. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ గెలవగల సత్తా సౌతాఫ్రికాకు ఉందో లేదో ఈ సిరీస్‌తో తేలనుంది. అందుకే ఈ సిరీస్ కోసం నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సౌతాఫ్రికా జట్టులో ప్రమాదకరమైన ఆటగాళ్లు ఎవరూ లేరు. కుల్దీప్, వరుణ్, బుమ్రా వంటి బౌలర్లు ఆ జట్టులో కనిపించడం లేదు. భారత్‌కు కూడా ఇది కీలకమైన సిరీస్. టీమ్‌కాంబినేషన్‌ను ఎంచుకోవాలి. ఇప్పటికే చాలా ప్రయోగాలు చేశారు. టీ20 జట్టులో స్థిరత్వం కీలకం. అర్ష్‌దీప్ సింగ్‌ను టీ20 జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది కూడా తేల్చుకోవాలి. నా అభిప్రాయం ప్రకారం అతన్ని జట్టులో ఆడించాలి. వరుణ్, కుల్దీప్ యాదవ్ ఇద్దర్నీ ఆడించగలమో లేదో చూసుకోవాలి. మంచు ప్రభావం ఉంటే మూడో పేసర్‌ను తీసుకోవాలి. లేదంటే బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యాలు ఆడాలి. ఈ బౌలింగ్ దాడికి ప్రత్యర్థిని ఆలౌట్ చేయగల సామర్థ్యం ఉంది. ఈ బౌలర్లతో ఎంత స్కోర్‌నైనా కాపాడుకోవచ్చు. తొలి మ్యాచ్‌లో ఈ బౌలింగ్ లైనప్‌ను చూడాలని అనుకుంటున్నా. టీ20 ప్రపంచకప్ ముందు వరుణ్ చక్రవర్తి హిడెన్ టాలెంట్‌ను బయటపెట్టవద్దు. ప్రపంచకప్‌లోనే అతని అసలు అస్త్రాన్ని వాడాలి.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.




# కాలేజీ రోజుల్లో లెక్చరర్ తో ప్రేమలో పడ్డాను

## : రాశీ సింగ్

యంగ్ హీరోయిన్ రాశీ సింగ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. కాలేజీ రోజుల్లో తన లెక్చరర్‌తోనే ప్రేమలో పడ్డానని, ఆయనే తన ఫస్ట్ క్రష్ అని ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

రాశీ సింగ్ మాట్లాడుతూ, "కాలేజీలో మా లెక్చరర్‌తో ప్రేమలో పడ్డాను. ఆయన చూడటానికి చాలా యంగ్‌గా, అందంగా ఉండేవారు. చదువులో నాకు ఎంతో సహాయం చేసేవారు. వైవా సమయంలో నన్ను ప్రశ్నలు అడిగేవాడు కాదు. రూమ్‌లో సరదాగా కబుర్లు చెప్పుకునేవాళ్లం. ఆయనే నా ఫస్ట్ లవ్. అయితే మా ప్రేమలో మేం ఎప్పుడూ హద్దులు దాటలేదు" అని తెలిపారు.ప్రస్తుతం ఆ లెక్చరర్‌కు వివాహం జరిగిందని, అయినా ఇప్పటికీ తనను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నారని ఆమె చెప్పుకొచ్చారు. తన ప్రేమ విషయంపై రాశీ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఆది సాయికుమార్ హీరోగా 2021లో వచ్చిన 'శశి' చిత్రంతో రాశీ సింగ్ హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత 'భూతద్ధం భాస్కర్ నారాయణ', 'ప్రేమ్ కుమార్', 'ప్రసన్న వదనం' వంటి చిత్రాల్లో నటించి తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# 'నరసింహ' సీక్వెల్‌పై చర్చలు జరుగుతున్నాయన్న రజనీకాంత్



సూపర్ స్టార్ రజినీకాంత్ తన అభిమానులకు ఓ అదిరిపోయే శుభవార్త చెప్పారు. తన కెరీర్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'పడయప్ప' (తెలుగులో 'నరసింహ') చిత్రానికి సీక్వెల్ రాబోతోందని సంకేతమిచ్చారు. ఈ సీక్వెల్ కోసం కథా చర్చలు జరుగుతున్నాయని, అంతా అనుకున్నట్లు జరిగితే అభిమానులకు మరోసారి పండగలాంటి సినిమా అందిస్తానని స్పష్టం చేశారు. డిసెంబర్ 12న తన 75వ పుట్టినరోజు సందర్భంగా 'పడయప్ప' సినిమాను రీ-రిలీజ్ చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ది రిటర్న్ ఆఫ్ పడయప్ప' పేరుతో విడుదల చేసిన ఓ వీడియోలో రజనీ ఈ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఇటీవల '2.0', 'జైలర్ 2' వంటి సీక్వెల్స్ వస్తున్నాయి. అలాంటప్పుడు 'పడయప్ప'కు రెండో భాగం ఎందుకు చేయకూడదని అనిపించింది" అని ఆయన తెలిపారు."తొలి భాగంలో నీలాంబరి (రమ్యకృష్ణ) వచ్చే జన్మలోనైనా పగ తీర్చుకుంటానని చెబుతుంది. అందుకే 'నీలాంబరి - పడయప్ప 2' అనే టైటిల్‌తో కథపై చర్చిస్తున్నాం. సినిమా బాగా వస్తే, అభిమానులకు మరో పండగే" అని ఆయన వివరించారు. ఈ చిత్రానికి అసలు నిర్మాతను, కథ అందించింది కూడా తానేనని రజనీ ఈ వీడియోలో వెల్లడించారు.'పడయప్ప' అనే టైటిల్ కూడా తనే సూచించానని రజనీకాంత్ తెలిపారు. "నేను ఆ టైటిల్ చెప్పగానే దర్శకుడు కేఎస్ రవికుమార్ ఆశ్చర్యపోయారు. ఈ పదం పాతగా అనిపిస్తోందని అన్నారు. కానీ, ఆ టైటిల్‌లో ఒక వైబ్రేషన్ ఉందని చెప్పి ఒప్పించాను" అని నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రకటనతో 'నరసింహ' సీక్వెల్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# 'అఖండ-2' వివాదానికి శుభం కార్డు.. ఈ నెల 12న విడుదల!



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న 'అఖండ-2: తాండవం' సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి. నిర్మాణ సంస్థల మధ్య తలెత్తిన వివాదం కారణంగా ఈ నెల 5న నిలిచిపోయిన ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. త్వరలోనే ఈ సినిమా థియేటర్లలోకి రానుండటంతో బాలయ్య అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.14 రీల్స్, ఈరోస్ సంస్థల మధ్య వున్న ఆర్థిక వివాదం కారణంగా ఈ సినిమా విడుదల ఆగిపోయిన సంగతి తెలిసిందే. అయితే, సోమవారం రాత్రి ఈ రెండు సంస్థల ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఇరువర్గాలు ఒక అంగీకారానికి రావడంతో వివాదం ముగిసినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని ఈరోజు ఉదయం 10:30 గంటలకు మద్రాస్ హైకోర్టుకు నివేదించి, సినిమా విడుదలకు అధికారిక అనుమతులు తీసుకోనున్నారు.వివాదం సద్దుమణగడంతో 'అఖండ-2' చిత్రాన్ని ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఒకరోజు ముందుగా అంటే ఈ నెల 11న ప్రీమియర్ షోలు ప్రదర్శించే అవకాశం కూడా ఉందని సమాచారం. న్యాయస్థానం నుంచి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే సినిమా ప్రమోషన్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. ఇది బాలయ్య అభిమానులకు నిజంగా గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

# ఎల్లలు దాటిన రామ్ చరణ్ క్రేజ్..

## ఇండియా వచ్చిన జపాన్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే ట్రీట్



మెగాపవర్ స్టార్ రామ్ చరణ్‌కు జపాన్‌లో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆయనపై ఉన్న అభిమానంతో కొందరు జపనీస్ ఫ్యాన్స్ ఏకంగా ఇండియాకే వచ్చారు. ప్రస్తుతం 'పెద్ది' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్, ఈ విషయం తెలుసుకుని వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి సమయం గడిపారు.తనను చూసేందుకు ఎంతో దూరం నుంచి వచ్చిన అభిమానులను చరణ్ ఎంతో ఆప్యాయంగా పలకరించారు. వారితో సరదాగా మాట్లాడటంతో పాటు ఫొటోలు కూడా దిగారు. అభిమానుల పట్ల ఆయన చూపిన ప్రేమ, గౌరవం, సింప్లిసిటీకి సంబంధించిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. చరణ్ తీరుపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.మరోవైపు రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం చిత్ర యూనిట్ త్వరలోనే ఢిల్లీకి వెళ్లనుంది. అక్కడ సినిమాకు అత్యంత కీలకమైన కొన్ని యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలను చిత్రీకరించడానికి దర్శకుడు బుచ్చిబాబు సాన భారీ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.

# డాన్సర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో జాని మాస్టర్ భార్య విజయం



తెలుగు ఫిల్మ్ డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అర్ధాంగి సుమలత గెలుపొందారు. ఈ ఎన్నికల్లో ఆమె తన సమీప ప్రత్యర్థి జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌పై 29 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. అసోసియేషన్‌లోని పలువురు సీనియర్, ప్రముఖ డాన్స్ మాస్టర్లు జోసెఫ్‌కు మద్దతుగా నిలిచినప్పటికీ, సుమలత ఒంటరిగా పోటీ చేసి గెలవడం పరిశ్రమలో చర్చనీయాంశమైంది.ఈ ఎన్నికల్లో మొత్తం 510 ఓట్లకు గాను 439 ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపు అనంతరం సుమలతకు 228 ఓట్లు, జోసెఫ్ ప్రకాశ్ మాస్టర్‌కు 199 ఓట్లు, మరో అభ్యర్థి చంద్రశేఖర్‌కు 11 ఓట్లు లభించాయి. దీంతో సుమలత అధ్యక్షురాలిగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శేఖర్ మాస్టర్, భాను మాస్టర్, రఘు మాస్టర్ వంటి పలువురు ప్రముఖ కొరియోగ్రాఫర్లు జోసెఫ్‌కు బహిరంగంగా మద్దతు తెలిపారు. నటి సృష్టి వర్మ సైతం జోసెఫ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు.

అయితే, డాన్సర్లలో ఎక్కువ మంది సుమలత వైపే మొగ్గు చూపారు. గతంలో తాను పోటీ చేస్తే అనవసర వివాదాలు, అడ్డంకులు సృష్టిస్తారనే ఉద్దేశంతో జానీ మాస్టర్ ఈసారి తన అర్ధాంగి సుమలతను అధ్యక్ష బరిలో నిలిపినట్లు ప్రచారం జరిగింది. సీనియర్లంతా ఒకవైపు ఉన్నా, ఎలాంటి గ్రూపుల మద్దతు లేకుండా సుమలత సాధించిన ఈ విజయం అసోసియేషన్‌లో కొత్త మార్పులకు సంకేతమని పలువురు భావిస్తున్నారు.

# ప్రపంచాన్ని చుట్టేయండి

## : స్ఫూర్తిదాయక సందేశంతో రష్మిక కొత్త ఫొటోలు



ప్రముఖ నటి రష్మిక మందన్న తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులకు తన తాజా ట్రిప్ విశేషాలను పంచుకున్నారు. అందమైన ఫోటోలతో పాటు జీవితంపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని కూడా పోస్ట్ చేశారు. తెల్లటి దుస్తులు ధరించి, తలలో తెల్లటి పువ్వు పెట్టుకున్న ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక ఒక ఆసక్తికరమైన క్యాప్షన్ రాశారు. "ప్రపంచాన్ని చుట్టేయండి. అన్వేషించండి. తప్పులు చేయండి, మిమ్మల్ని మీరు క్షమించుకోండి. ప్రేమించండి. బిగ్గరగా నవ్వండి. సంతోషంగా జీవించండి. మీ జీవితాన్ని, ఇతరులను, మిమ్మల్ని మీరు గౌరవించుకోండి. దయతో ఉండండి" అంటూ తన ఫ్యాన్స్‌కు స్ఫూర్తినిచ్చారు.ఇటీవల రష్మిక నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రశంసలు కురిపించారు. సినిమాలోని ఒక కీలక సన్నివేశాన్ని షేర్ చేస్తూ "తప్పక చూడాల్సిన సినిమా" అని పేర్కొన్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వచ్చిన ఈ రొమాంటిక్ డ్రామాలో రష్మిక నటనకు విమర్శకుల నుంచి మంచి మార్కులు పడ్డాయి. రష్మిక అప్పుడప్పుడు తన పోస్టులతో అభిమానులను ఆలోచింపజేస్తుంటారు. కొన్ని రోజుల క్రితం 'ఫెమినిన్ ఎనర్జీ' గురించి ఆమె చేసిన పోస్ట్ కూడా బాగా వైరల్ అయింది. మహిళలు ఒకరికొకరు తోడుగా నిలిస్తే అద్భుతాలు చేయగలరని, వారి శక్తి అన్‌స్టాపబుల్ అని ఆమె ఆ పోస్టులో అభిప్రాయపడ్డారు.